మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి..

జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణాలు అందజేసి యూనిట్లు నెలకొల్పేలా ప్రోత్సహించాలని మహబూబ్‌నగర్ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా పరిషత్ రెండవస్థాయి సంఘం సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ గ్రామీణ అభివృద్ధి ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సిసి రోడ్లు గ్రామ పంచాయతీ భవనాలపై సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాలలో తాగునీరు అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహబూబ్‌నగర్ నుండి తిరుపతికి ఏర్పాటు చేసిన రెండవ బస్సు సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, అదే విధంగా ఆలయ దర్శిని కింద ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు రంగాపూర్ ఆలయం, జోగులాంబ ఆలయం, బీచుపల్లి ఆలయాలను ప్రజలు దర్శించుకోవచ్చని తెలిపారు. యువతకు పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న రుణాల ద్వారా పరిశ్రమలు ఏర్పరచుకోవచ్చని తెలిపారు. యువతకు రుణాలపై అవగాహనకు మండలాల వారిగా సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో కోయిల్‌కొండ జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

మహిళ విద్యకు పాటుపడిన మహాత్మ జ్యోతిబా పూలేను ఆదర్శంగా తీసుకోవాలి..

వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ప్రముఖ సంఘసంస్కర్త మహిళ విద్యకు పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐడీఓసీ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శంగా నిలిచారని ముఖ్యంగా మహిళా విద్యకు పాటుపడ్డారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనం ముందుకు నడవాలని ఆయన అన్నారు. సామాజిక అసమానతలు తొలగించడం పూలే ఆశయం అని అన్నారు. జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ పూలే జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మనందరం ఆయన బాటలోనే నడవాలని ఆయన తెలిపారు. 45 స్కూల్స్ పూలే స్థాపించాడని అన్నారు. చదువు మీద దృష్టి పెట్టాలని అన్నారు. విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, బీసీ అధికారి అనిల్, సహాయ బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

జ్యోతి ప్రజ్వలన చేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం..

- అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి
- జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : సమాజంలో ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతి బాఫూలే ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాకట శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జ్యోతిబాఫూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతీ కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న జ్యోతి బాఫూలే చిత్రపటానికి పూలమావేసి ఘన నివాళులర్పించారు. దేశంలో రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు రావడానికి మూలకారకుడన్నారు. సాహు మహరాజ్ తర్వాత అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించేందుకు జ్యోతిబా కారణమయ్యరని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల వారు రిజర్వేషన్ల ద్వారా మాత్రమే సంపన్నవర్గాల వారికి దగ్గరవుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ జ్యోతిబా పేరులో స్కాలర్‌షిప్పులు, కళాశాలలు, హాస్టళ్లు ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయిలో 1000 గురుకులాలు ఏర్పాటు చేశామని, విదేశీ విద్యకు రూ.20లక్షలు జ్యోతి పేరులో అందజేస్తున్నామన్నారు. దేశంలో 80శాతం బీసీ జనాభా ఉండగా బీసీ మంత్రిత్వ శాఖ, నిధులు లేవన్నారు. బడుగు బలహీన వర్గాలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో దళితబంధు తరహాలో బీసీబంధు కూడా వస్తుందని, సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాగునీటికి సాగునీటికి అల్లాడిన పాలమూరులో నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, 50వేల మందికి పైగా రూ.2వేల పెన్షన్ పొందుతున్నారని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ అత్యంత పేద వర్గాలకు అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో కలెక్టర్ జి రవినాయక్, ఎస్పీ నరసింహా, అదనపు కలెక్టర్ కే సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మార్కెటీ కమిటీ చైర్మన్ రహెమాన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, కౌన్సిలర్లు రామ్‌లక్ష్మణ్ పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్,కలెక్టర్,ఎస్‌పి

ఇంటింటికి వెళ్లి ఇన్విటేషన్ కార్డు అందజేయాలి

నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని 2వ వార్డులోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి వార్డుల్లో ఉన్న ప్రతి ఇంటికి కంటి వెలుగుపై ఇన్విటేషన్ కార్డులను అందజేయాలన్నారు. వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపును పరిశీలించి కంటి వెలుగు ప్రక్రియను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. రోజు 150 మందిని పరిశీలించాలని సూచించారు. పరీక్షించడానికి ఎంత సమయం పడుతుంది వారికి మాత్రలను అందజేస్తున్నారా లేదా అనే విషయాన్ని అక్కడ పరీక్షించకోవడానికి వచ్చిన మహిళల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ గ్లాసులను వెంటనే అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా.రామనోహర్‌రావు, మున్సిపల్ కమిషనర్ సునిత, వార్డు కౌన్సిలర్ అనిత సుభాష్,వైద్యులు, ఆశా వర్కర్లు ఉన్నారు.

కంటి వెలుగు సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

మహ్మదాబాద్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండలంలోని మొహ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ నరసింహా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బంది అందరితో వారి వారి విధులను అడిగి తెలుసుకోవడం జరిగింది.పోలీస్ స్టేషన్‌కు వచ్చిన దరఖాస్తుదారుని స్వీకరించే విధానం గురించి తెలుసుకుని వారికి న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధానము గురించి తెలిపారు. కేసు రికార్డులను చెక్‌చేసి కోర్టులో ఏమైనా సిసి నంబర్స్ పెండింగ్‌లో ఉంటే త్వరగా తెప్పించుకుని కేసులను పెండింగ్ లేకుండా చేసుకోమని తెలిపారు. కేసు రికార్డులు ఆన్‌లైన్‌లో ఎలా పొందుపరుస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసుకోమని ఆదేశాలిచ్చారు. ప్రజలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ మోసాల గురించి, బాల్య వివాహాల గురించి అమ్మాయిలు వేధింపులకు గురి కాకుండా అవగాహన చేసి చైతన్యవంతులను చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు మహ్మదాబాద్ ఎస్సై సైదయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ

రూ.283కోట్లతో .. రెండో విడుత గొర్రెల పంపిణీ..!

- 16167 యూనిట్ల పంపిణీకి చర్యలు
- రాష్ట్రంలో రూ.5911కోట్లతో గొర్రెల పంపిణీ
- మీడియా సమావేశంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : త్వరలోనే రెండో విడుత గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని, మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.283కోట్లతో 12167 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. మంగళవారం భూత్పూర్ రోడ్డులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి వివరాలు వెల్లడించారు. దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లోనే గొల్లకురుమల అభ్యున్నతికి కృషి చేయలేదని, వారి సంక్షేమానికి పాటు పడలేదని మంత్రి పేర్కొన్నారు. దేశ జనాభాలో 2శాతం మాత్రమే ఉద్యోగులు ఉంటారని, మిగతా వారు వివిధ రంగాల్లో , ప్రైవేట్‌లో ఉద్యోగాలు చేసుకుంటున్నారని, వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కులవృత్తులకు కేసీఆర్ జీవం పోశారని తెలిపారు. ముదిరాజ్‌లకు చేపలు,నేత కార్మికులకు సబ్సిడీపై చేనేత పరికరాలు, యాదవులకు గొర్రెలు పంపిణీ చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటి విడుత రూ.4919కోట్లతో గొర్రెల పంపిణీ చేపట్టి గొర్రెల సంపద, ఉత్పత్తికి కృషి చేసిన సీఎం కేసీఆర్ రెండో విడుత రూ.5911కోట్లతో గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చిన్న జిల్లా మహబూబ్‌నగర్‌కు మొదటి విడుతలో రూ.192 కోట్లతో 15368 యూనిట్లు పంపిణీ చేసి గొల్ల కురుమల అభ్యున్నతికి పాటుపడినట్లు చెప్పారు. అత్యంత పారదర్శకంగా గొర్రెల యూనిట్ల పంపిణీ చేపడుతామని పేర్కొన్నారు. ఈ విడుత సబ్సిడీతో రూ.1.75లక్షలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. అలాగే సబ్సిడీ రూ.1,31,250కు పెంచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు మధుసూదన్‌గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, రషీద్, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు శాంతయ్యయాదవ్, ముడా డైరెక్టర్ సాయిలుయాదవ్, నర్సింహులు యాదవ్, ఎల్లప్ప యాదవ్,రాజగోపాల్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, చందూయాదవ్, రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

గురుకులంలో ఇఫ్తార్ విందు..

మహబూబ్‌నగర్ బీకేరెడ్డి కాలనీలో సరోజీని రాములమ్మ కాలేజీ వద్ద ప్రభుత్వ మైనార్టీ గురుకులంలో -1 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపవాస దీక్షలో ఉన్న విద్యార్థులకు పండ్లు తినిపించి దీక్షలు విరమింపజేశారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నదన్నారు. బాలికలు, బాలురకు వేరుగా 10గురుకులాలు ఏర్పాటు చేసి అత్యాధునిక సౌకర్యాలతో విద్య భోదనతో జరుపుతున్నట్లు తెలిపారు.

మా పదవులు మాకు ప్రజలు పెట్టిన భిక్ష ..

- గులాబీ జెండాతోనే ప్రజల జీవితాల్లో వెలుగులు
- దేశ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ
- రైతులకు గౌరవం తెచిన ఘనత సీఎం కేసీఆర్‌దే.
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ రాములు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మా పదవులు మాకు ప్రజలు పెట్టిన భిక్ష అని, గులాబీ జెండాతోనే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని తాడూర్ మండలంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి,ఎంపీపోతుగంటి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాకముందు నీళ్లు,విద్యుత్‌లేక ఎంతో గోసపడ్డామని, పంటలు పండక, పండిన పంటలను అమ్ముకోలేక రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రైతులకు అలాంటి ఘోసలు లేకుండా సీఎం కేసీఆర్ చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు, 24 గంటల పాటు విద్యుత్, రైతుబంధ్, రైతుభీమా వంటి సంక్షేమ పథకాలు రైతులకు అదించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు అందించి మహిళ మన్నలు పొందారన్నారు. వ్యవసాయంలో ఎంతో ప్రగతి సాధించామని, ఇతర రాష్ట్రాల వారు మన వ్యవసాయ సాగులపై పరిశోధనలు చేపడుతున్నారని తెలిపారు. త్వరలోనే గోల్ల,కుర్మలకు రెండో విడుత గొర్రెల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిమ్మాజిపేటలో సొంతంగా రూ.2.50 కోట్లతో స్కూల్ నిర్మించానని, తాడూర్, సిర్సవాడల్లోను నిర్మిస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు.మాచర్ల-మద్దిమడుగు-తెల్కపల్లి జాతీయ ప్రధాన రహదారికి రూ.900కోట్లకు ప్రతిపాదనలు పంపించామని,జాతీయరహదారిని ఏర్పాటు చేసుకొని నాగర్‌కర్నూల్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఎంపీ రాములు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ కేంద్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని, సీఎం కేసీఆర్ అంటే బిజేపి ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. రాబోవు రోజుల్లో దేశంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, సీఎం కేసిఆర్ దేశ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. అంతకు ముందు మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, ఎంజెఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మర్రి జమున, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ హన్మంత్‌రావు, తాడూర్ ఎంపీపీ శ్రీధేవి, ఇంద్రకల్ సర్పంచ్ రమణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

బీసీ మహనీయులను విస్మరిస్తున్న మంత్రి..

వనపర్తిలో ప్రశ్నిస్తే..నారాయణపేటలో హడావిడిగా నివాళులు..
మంత్రి నిరంజన్ రెడ్డిపై రాచాల ఫైర్..!

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: బీసీ మహనీయులను మంత్రి నిరంజన్ రెడ్డి విస్మరిస్తున్నారని, బీసీల పట్ల తన వైఖరి మరోసారి తేటతెల్లమైందని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిర మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిమంది బీసీ మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని అయితే వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మాత్రం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొనక పోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, దొడ్డి కొమురయ్య, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఇలా జిల్లాలో అధికారికంగా నిర్వహిస్తున్న ఏ కార్యక్రమంలోనూ పాల్గొనకుండా బీసీల పట్ల వివక్ష చూపిస్తున్నారని అన్నారు. ఈ అంశాన్ని ఇవాళ మేము ఇక్కడ ప్రస్తావిస్తే హడావిడిగా మంత్రి నారాయణపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జ్యోతి రావు పూలేకు నివాళులు అర్పించాడని అన్నారు. బీసీల పట్ల నిజంగానే ప్రేమ ఉంటే గత నాలుగేళ్లుగా ఎందుకు నివాళి అర్పించడం లేదని ప్రశ్నించారు. భారతదేశానికి నాగరికత నేర్పించింది బీసీలేనన్న సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిరావు పూలే పేరు మీద అనేక గురుకులాలు నెలకొల్పడం సంతోషకరమని, కానీ అవి అద్దె భవనాల్లో ఉండడం చేత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై దృష్టి సారించి స్వంత భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బీసీ ఫెడరేషన్లను నిర్వీర్యం చేవారని, బీసీ కార్పోరేషన్లకు పాలకమండళ్లు ఏర్పాటు చేయడంతో పాటు, బీసీ రుణాల కోసం గత ఐదేళ్లు కిందట దరఖాస్తు చేసుకున్న 5.75లక్షల మందికి బీసీ రుణాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి నాగర్‌కర్నూల్ నుండి ఇక్కడికి డిప్యూటేషన్ పై వచ్చాడని, అతనిపై అనేక ఆరోపణలు వస్తే ఇక్కడికి పంపారని, ఈ విషయం పై కలెక్టర్ దృష్టి సారించి అతని స్థానంలో వేరే అధికారిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహీందర్ నాయుడు, దేవన్న, గౌతమ్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీసీ పాలిటికల్ జేఏసీ నాయకులు

రక్తహీనత సమస్యపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి...

- జిల్లాలో రక్తహీనత కేసులను పూర్తిగా తొలగించాలి..
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లాలో రక్తహీనత కేసులను పూర్తిగా తొలగించడానికి వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో రక్తహీనత నివారణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ అనేక ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు మూలకారణం రక్తహీనత ప్రధానమని చెప్పారు. రక్తహీనత సమస్యను ఉమ్మడిగా కలిసి పనిచేసి జిల్లా నుంచి రక్తహీనత సమస్యను పారద్రోలాలని తెలిపారు. దీని కొరకు ముందుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న కౌమరదశ పిల్లలకు వైద్య శాఖ ద్వారా రక్త పరీక్షలు పకడ్బందిగా నిర్వహించడం, అనంతరం గుర్తించిన పిల్లలకు పౌష్టికాహారం అందించి అవసరమైతే వైద్యం చేయించి రక్తహీనతను పొగట్టాలన్నారు. అదే విధంగా ఇప్పటి వరకు జిల్లాలో 175 మంది స్యాం, 612 మ్యాం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎన్.ఆర్.సీకి పంపడం లేదా హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రికి పంపించి వైద్యం చేయించాల్సిందిగా సూచించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో న్యూటి గార్డెన్ నెలకొల్పాలని, అందుకు విత్తనాల సరఫరా బాధ్యత గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖలకు అప్పగించారు. ఒక వంటకాల పుస్తకాన్ని నార్‌కర్నూల్ జిల్లా నుంచి ప్రచురితం చేయాలని, చిరుధాన్యాల వాడకం వల్ల ఎలాంటి పౌష్టికాహారం దొరకుతుంది, చిరుధాన్యంతో ఎలాంటి వంటలు చేయవచ్చునో గ్రామాల్లో వంటకాల ప్రదర్శనల ద్వారా వివరించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్‌రావు, డీఓఓ కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు తదితరులు ఉన్నారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ,నాయకులు

వనపర్తి టౌన్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: నూతన కలెక్టర్ కార్యాలయంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి జిల్లా ప్రజలు, అంబేద్కర్‌వాదులు, దళిత, కుల ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డా.బీ.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంధం లక్ష్యయ్య మాదిగ, వంగూరు రవి ప్రసాద్ మాదిగ,కర్రోళ్ల శేఖర్ మాదిగ, నడిమింటి కురుమూర్తి మాదిగ, మెంటపల్లి రాములు మాదిగ, పానుగంటి నాగన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడం కోసం గొప్ప వరం..

లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు

కల్వకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: సమాజంలోని పేదల ఆకలి తీర్చడం గొప్పవరమని లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా కల్వకుఇర్తి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు విశ్వ వ్యాప్తంగా కొనసాగుతున్న విషయం అందరికి తెలిసిందేనని, కల్వకుర్తి క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు తిరుగులేనివని అని రమేష్‌బాబు అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి లయన్ దుగ్గి వెంకటేష్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పీఆర్‌ఓ అప్పాయిపల్లి శ్రీనివాస్, సభ్యులు కంది ప్రవీణ్, పొల రాజేందర్, గోవిందు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కల్వకుర్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణ పరిధిలోని దోభిఘాట్ ఏర్పాటు చేయుటకు గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రూ.2 కోట్ల నిధులను మంజూరు చేసిన సందర్భంగా కల్వకుర్తి రజక (చాకలి) సంఘం సభ్యులు, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి మంగళవారం కేసీఆర్ చిత్రపటానికి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ అన్ని కులాలు అభివృద్ధి చెందాలనే సహృదయంతో చాకలి కులస్తులకు వారి వృత్తి వ్యాపారాలను అభివృద్ధి చెందే విధంగా కల్వకుర్తి దోభిఘాట్ ఏర్పాటుకు రూ.2కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజిరెడ్డి సైదులుగౌడ్, నాయకులు కుడుముల మనోహర్‌రెడ్డి, తాహేర్ అలీ, నూనె శ్రీనివాస్, బావండ్ల మధు, రజక సంఘం నాయకులు శ్రీధర్, శ్రీనివాసులు, శేఖర్, తిరుపతయ్య, శివ, రామకృష్ణ, కృష్ణ, రజక సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

రైతులే విత్తనాలు తయారు చేసుకునేలా అవగాహన కల్పించాలి: జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : రైతులే విత్తనాలు తయారు చేసుకునేలా అవగాహన కల్పించాలని జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వ్యవసాయ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, అలా జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులుగట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రసాయనాలు వాడకుండా సాంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం చేసే దిశగా ప్రేరేపించాలని కోరారు. యాసంగి వడ్లను కొనుగోలు చేయాలని ఈమేరకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలనని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లావుద్దీన్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్, డిప్యూటీ సీఈవో మొగులప్ప పాల్గొన్నారు.

ఘనంగా కస్తూర్బాగాంధీ జయంతి వేడుకలు

పండ్లు పంపిణీ చేస్తున్న బచ్చు రామకృష్ణ

వెల్దండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మండల ఆర్యవైశ్య మహాసభ, కల్వకుర్తి డివిజన్, క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై కస్తూర్బాగాంధీ, జ్యోతిరావుపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలకు కస్తూర్బాగాంధీ చిత్రపటాలను, విద్యార్థిలను కస్తూర్బాగాంధీ జీవిత చరిత్ర పుస్తకాలు, పండ్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ పురుషులతో సమానంగా పోరాడిన మహిళాకస్తూర్బాగాంధీ అని, ఈ తరానికి ఆమె ఆదర్శమన్నారు. దక్షిణఫ్రికాలో భారతీయులపై సాగుతున్న వర్ణవివక్షతపై వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపారని, మహిళల్లో చైతన్యం నింపడానికి, స్త్రీలపై చోటు చేసుకుంటున్న అన్యాయాలను అరికట్టడానికి విశేషంగా కృషి చేశారు కస్తూర్బాగాంధీ. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ పేరిట పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, ప్రతి విద్యార్థిని కష్టపడి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌ఓ మిర్యాల రాజయ్య, క్లాస్‌మెంట్ డివిజన్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, కార్యదర్శి శివశ్రీను, శోభన్‌బాబు, మాచి పెద్ది అశోక్, సమీర్ అహ్మెద్ షేక్‌తో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ఐక్యత ఫౌండేషన్ ఎళవేళాల కృషి

వెల్దండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ప్రజారోగ్య పరిరక్షణకు ఐక్యత ఫౌండేషన్ ఎళవేళాల కృషి చేస్తుందని సుంకిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన తాగునీటిశుద్ధి కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ అంజయ్యతో కలిసి సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషితమైన తాగనీరు తాగడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని, ప్రజల కొరిక మేరకు గ్రామాల్లో నీటిశుద్ధి యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శుద్ధ జలం తాగడం వల్ల అనారోగ్యాలకు గురి కాకుండా ఉంటారని, శుద్ధనీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

కళ్ళకు కొత్తకాంతులు..

మద్దూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండలంలోని గొర్లోనిబావి గ్రామ పంచాయతీలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని గొర్లోనిబావి గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక స్థోమత లేక కంటి పరీక్షలు చేయించుకుని వారికోసం నిరుపేదల అర్హులైన అందరికి కంటి వెలుగు పథకం తీసుకొచ్చిందన్నారు. జనవరి 18వ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. కంటి వెలుగు పథకంలో అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు అందజేస్తున్నామన్నారు. ఆపరేషన్ పూర్తిగా ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. మసకబారిన కళ్లకు వెలుగులు నింపుతుందన్నారు. ఈ పథకం 18 సంవత్సరాలు పైబడ్డ వారికి వర్తిస్తుందని ఈ కార్యక్రమం రెండు రోజులు ఉంటుందని తెలిపారు. ఈ పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంబుల సహదేవులు, వార్డు మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ కృష్ణారెడ్డి, కంటివైద్య బృందం, ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావుపూలే మార్గం భావితరాలకు మార్గదర్శనం

ఉట్కూర్, ఏప్రిల్11 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిరావుపూలె జయంతిని పురస్కరించుకుని ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను, అవమానాలను ఎదిరించి ఆధునిక జీవితానికి మార్గం చూపిన సమసమాజ నిర్మాత జ్యోతిరావు పూలె, నాడు తన భార్య సావిత్రిభాయి పూలెతో కలిసి బాలికల విద్యకోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాఖత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో... తొలితర భారత సామాజిక సంస్కరణ ఉద్యమకారులు మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలె 196వ జయంతి కార్యక్రమాన్ని నంచర్ల గురుకుల పాఠశాలల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడు మహాత్మాజ్యోతిబాపూలే...

- జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి
సామాజిక సంస్కరణ నాందికర్త, మానవ హక్కుల అవిశ్రాంత యోధుడు మహాత్మాజ్యోతిరావ్ గోవిందు పూలే...
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మహాత్మ జ్యోతిబాపూలే మహిళా విద్యకు చేసిన కృషిని మరువలేనిదని నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బి.శాంతకుమారి అన్నారు. సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనభాస్కర్‌గౌడ్‌లతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని అన్నారు. పూలేను ఆదర్శంగా తీసుకొవాలని, వారి స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. పూలే మహిళా విద్యకు వేసిన పునాదికి ప్రస్తుత సమాజ మహిళలమంతా ఆయనకు రుణపడి ఉండాలని ఆమె అన్నారు. ఆయన ఆశయాలను ఇలాగే కొనసాగించాలని, పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక సంస్కరణలకు నాందికర్త, మానవ హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు, సామాజిక వేత్త, ఆదునిక యుగవైతాళికుడు, సమన్వయ సత్య యోధుడు పూలే అని ఆయన కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి విద్యతోనే మారుతోందని భావించి విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చారని, అది కొనసాగించేలా ప్రభుత్వాలు సైతం విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి మెరుగైన విద్యను అందజేస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులతో పాటు సమానంగా తమ పిల్లల విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. పూలే ఆశయాల సాధనకు అందుకు సమిష్టిగా కృషి చేసి సమిష్టిగా అభివృద్ధి ఫలాలను అందుకోవాలన్నారు. చేతి కుల వృత్తిదారులు తమ వ్యాపార సంస్థలను అభివృద్ధి పర్చుకోవడానికి బ్యాంకుల ద్వారా అనేక పథకాల రుణాలు పొంది లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో మంచి స్థలాన్ని గుర్తించి విగ్రహావిష్కరణకు ఏర్పాటు చేసుకుందామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యమవుతుందని, దీనికి పునాది వేసింది మహాత్మా జ్యోతిబాపూలే అని మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీధర్‌జీ, డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్, డీపీఆర్‌ఓ సీతారాం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వార్డెన్ శ్రీరాములు, చిలుకమ్మ, రమేష్, నరేందర్‌రెడ్డి, జయశంకర్, బీసీ కుల సంఘాల నాయకులు, వార్డెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండలో నరసింహ్మయోగానంద సద్గురు స్వామి ఆరాధనోత్సవం

- స్వామివారి పాదుకలకు పంచామృత అభిషేకం

సద్గురు స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

పాదుకలకు అర్చనలు చేస్తున్న చైర్మన్

దేవరకద్ర, ఎప్రిల్ 11 ప్రభాతవార్త: మన్యంకొండలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీ మత్ దత్తాత్రేయ రామావధూత శ్రీలక్ష్మీ నరసింహ్మయోగానంద సద్గురు స్వామి ఆరాధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానంలో స్వామి వారి ఆరాధనోత్సవాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఏ ఏడాది కూడ స్వామి వారి ఆరాధనోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పాదుకలకు పంచామృత అభిషేకంతో పాటు అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. అలాగే స్వామి వారి పాదుకలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పాదుకలను వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పర్యవేక్షకుడు నిత్యానందచారిలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు:డీఈఓ

డీఈఓ గోవిందరాజులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు మంగళవారంతో ప్రశాంతంగా ముగిశాయని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 61 పరీక్ష కేంద్రాల్లో 99.71 శాతం విద్యార్థుల హాజరు శాతం నమోదైందని తెలిపారు. ఆరు సబ్జెక్టుల వారిగా నిర్వహించిన పరీక్షల్లో ఇప్పటి వరకు జిల్లాలో ఒక విద్యార్థిని డిబార్ చేయడం జరిగిందని, జిల్లాలో ఒక ఇన్విజిలెటర్‌తో పాటు ఇద్దరు వైద్య ఆరోగ్య సిబ్బందిని సెల్ ఫోన్‌తో పరీక్షల విధులకు హాజరైన కారణంగా సస్పెన్షన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించిన జిల్లా కలెక్టర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పరీక్ష విధులు సమర్థవంతంగా నిర్వహించిన విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డీఈఓ గోవిందరాజులు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పరిశీలకురాలు, జిల్లా కలెక్టర్, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పరీక్షలు పకడ్బందిగా జరిగేలా తనిఖీలు నర్విహించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి పరీక్షా కేంద్రాల్లోకి ఎవ్వరు వెళ్లకుండా విధులు నిర్వహించిన పోలీస్ శాఖ ఎస్పీకి డీఈఓ గోవిందరాజులు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి తాండావాసుల క్షీరాభిషేకం..

-పెద్దరాజమూర్ నుండి శివారుతాండకు బిటి మంజూరు -రూ.38లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

దేవరకద్ర, ఎప్రిల్ 11 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం శివారుతాండాలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేవరకద్ర మండలం పెద్దరాజమూర్ నుండి శివారుతాండకు బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.38లక్షలు మంజూరు చేసింది. దీంతో శివారుతాండాలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఈ పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌ల అధ్వర్యంలో శివారుతాండ వాసులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఆ తాండా వాసుల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌లు ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలోనే తాండాలకు మహర్దశ వచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ జరగని రీతిలో తాండాల అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లన్ని బిటీలుగా మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సింగిల్ విండో అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాగారం పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు చెన్నమ్మ, మాణిక్యమ్మ, మిన్యనాయక్, కిషన్‌నాయక్, చిట్టిబాబు, లక్ష్మణ్, శంకర్‌నాయక్, నరసింహ్మలు నాయక్, మోహన్‌నాయక్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్య స్ఫూర్తి ప్రధాత... భావి తరాలకు ఆదర్శం...

-మహాత్మాజ్యోతి రావుపూలే...-ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేతలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్11, ప్రభాతవార్త: నిత్య స్ఫూర్తి ప్రధాత... భావి తరాలకు ఆదర్శం మహాత్మా జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన దినజన బంధావుడు, సమాజ స్థాపనలో నిత్య స్ఫూర్తి ప్రధాతగా ఆదర్శప్రాయునిగా నిలిచిన మహానీయులు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా పూలే చేసిన కార్యాచరణ మహోన్నతమైనదన్నారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడుతాయనే వారి ఆలోచన విధానమే స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని, అలాంటి మహానీయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిభా పూలేకు నివాళులు

కొండేరులో నివాళులర్పించిన ఢిల్లీ అధికార ప్రతినిధి మంద

జ్యోతిబా పూలె చిత్రపటానికి నివాళులర్పించిన ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం

ఇటిక్యాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : సమాజంలో మనుషులంతా అన్ని రంగాలలో సమానత్వంతో జీవించాలని ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ మహిళల అక్షరాస్యత వారి హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడని తన జీవితాన్ని ధారపోసిన సామాజిక తత్వవేత్త. సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతిబాపూలేనని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, మహాత్మా జ్యోతిబాపూలె జయంతి సందర్భంగా కొనియాడారు. మంగళవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని ఆయన నివాసంలో ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీఎంపి మంద జగన్నాథం అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్‌పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌తో కలిసి మహాత్మా జ్యోతిబాపూలె చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు మంద జగన్నాథం మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలె చేసిన పోరాటాలు, ఆయన ఆశయాలు నేటికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పూలె అందించిన స్ఫూర్తితో డా.బిఆర్ అంబేద్కర్ స్వయంగా తన గురువుగా ప్రకటించుకున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ ఈరన్న, నాయకులు బషీర్, మియా రామిరెడ్డి, బొట్టు వీరన్న, బీచుపల్లి, రఘు, ఏకాంత్, దిలీప్, అశోక్‌బాబు, బాలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

దేవరకద్ర, ఎప్రిల్ 11 ప్రభాతవార్త: దేవరకద్రలో మంగళవారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ దొబ్బలి అంజనేయులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కే.రాజు, ఉపాధ్యక్షుడు కోటప్రదీప్, వార్డు సభ్యుడు చెన్నప్ప, గడ్డమీది రాజు, గోపి రఘు, ఎల్లప్ప, మన్యంకొండ, నరసింహ్మలు, ఉస్కిళ్ళ రాజు, కృష్ణయ్య, పెంటన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర ఎస్ఐకి సన్మానం

దేవరకద్ర, ఎప్రిల్ 11 ప్రభాతవార్త: దేవరకద్రలో కొత్త ఎస్ఐగా పదవిభాద్యతలు చేపట్టిన జి.వెంకటేశ్‌కు మంగళవారం కోయిల్‌సాగర్‌కు చెందిన యూత్ నాయకుడు చందూగౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలసి పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.

మహాత్మా జ్యోతిభాపూలె జయంతి వేడుకలు

నవాబ్‌పేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుడు మహాత్మా జ్యోతిభాపూలె జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జి ధారా రామచంద్రయ్య మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గిరి, కృష్ణయ్య స్వేరో, శాంతయ్య, మైబు, చెన్నయ్య, నవీ

సీసీ రోడ్డు నిర్మాణం నాణ్యతగా నిర్మించాలి

●వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: సీసీ రోడ్డు పనులు నాణ్యతగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ భూమి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు సౌకర్యం లేనందున ఇబ్బందిగా ఉండేదని, ప్రస్తుతం నిర్మించే సీసీరోడ్డు అందరికి అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ట్రాన్స్ జెండర్లకు యూనిక్ ఐడీలు అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డులను మంగళవారం కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తన చాంబర్‌లో 7 మందికి అందించారు. ట్రాన్స్ జెండర్.దోస్జ్.గౌట్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా పేర్ల నమోదు చేసుకున్న వారికి అందజేయనున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కలెక్టర్‌కు వివరించారు. ప్రతి ధరఖాస్తు దారులకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ నెంబరు ఇచ్చి, దీని ద్వారా స్కాలర్‌షిప్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్, ఎంప్లాయిమెంట్, కాంపోజిట్ మెడికల్ హెల్త్ ఇన్స్‌రెన్స్, టీజీ సర్టిఫికెట్, గుర్తింపు కార్డు వంటి సంక్షేమ పథకాలను అందించాలని కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు.ట్రాన్స్ జెండర్లకు యూనియన్ ఐడీ కార్డులు ఎంతగానో ఉపయోగపడుతాయని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఎలాంటి వివక్షకు గురి కాకుండా స్వయం శక్తితో రాణించేలా వారి వారి కులాల ఆధారంగా స్కిల్ డెవలప్‌మెంట్‌తో జీవనోపాధి కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుంచి అందజేసే రూ.50వేల సదుపాయంతో మంచి వ్యాపారాలు చేసుకొని అభ్యున్నతి సాధించాలని కలెక్టర్ ఈ సందర్భంగా వారిని కోరారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి టియూ వెంకటలక్ష్మి, సచ కోఆర్డినేటర్ సునీత, ట్రాన్స్ జెండర్స్ మల్లికా మహాలక్ష్మి, సుజిత, రాములమ్మ, నిచత, సాహి, ట్రాన్స్ జెండర్ ప్రాజెక్ట్ మేనేజర్ విజయ లక్ష్మి, కౌన్సిలర్ పద్మ, నాయుడు తదితరులు ఉన్నారు.

2వ విడుత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ కథలప్ప

వీపనగండ్ల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో రెండొ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీఓ కథలప్ప, గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారికి అవసరం మేరకు కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వబడుతుందని కల్వరాల గ్రామంలో ఈ కార్యక్రమం 16రోజుల పాటు కొనసా గుతుందని డా.వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం క్యాంప్ ఆఫీసర్ డా.శ్వేత, డా.రాజశేఖర్, సువర్ణ, మురళి, రాములు,సునిత, భారతి, ఆశ వర్కర్లు, విజయ్, పద్మ, గ్రామ ఉపసర్పంచ్ తోట మోహన్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న జడ్పీటీసీ

అడ్డాకుల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: అడ్డాకుల మండల పరిధిలోని కాటవరం గ్రామానికి చెందిన ఎరుకలి శోభన్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో తన కుమారునికి ఖర్చుల నిమిత్తం అడ్డాకుల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి రూ.2వేల పెన్షన్ అందజేయడం జరిగింది. అలాగే ప్రతినెల తన సొంత నిధుల నుండి రూ.2వేల పెన్షన్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ జితేందర్ రెడ్డి, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజ గోరి, స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మీ, రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండన్న, తిమ్మాయిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, కృష్ణయ్య, రాము, గ్రామ యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

లింగాల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: వరి పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్ల నుంచి కాపాడుకోవాలని మండల వ్యవాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కోమటికుంట గ్రామ రైతు వేదికలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వరిపంటలో కాండ తొలుచు పురుగు తెగులు ఎక్కువగా ఆశించి పంటలను నష్టపరుస్తాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.రైతులు వేసవిలో దుక్కులను చదువును చేసుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని, అధికారుల సూచన మేరకు ఎరువులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురెందర్‌రెడ్డి, రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ దయానందం రైతులు పాల్గొన్నారు.

నర్సరీని తనిఖీ చేసిన ఏఓ

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ధరూర్ మండలం పార్చర్ల గ్రామ పంచాయతీలోని నర్సరీని ఏఓ సిద్దయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపిడిఓ జబ్బార్, ఈసి ప్రవీణ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రవి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ దరిశెల్లి, ఉపసర్పంచ్ పరశు రాముడులు ఉన్నారు. ఏఓ మాట్లాడుతూ నర్సరీ పెంపకంలో భాగంగా మొక్కలు ఏపుగా పెరగడానికి రైతు గుంత పద్మమ్మతో మొక్కలకు ఏం వేస్తారని అడిగి తెలుసుకుని మొక్కలు బాగా ధృడంగా ఉండటానికి కంపోస్టు ఎరువుని వేయాలని సూచించారు. జెర్మినేషన్ రాని ప్యాకెట్లలో మళ్లీ విత్తనాలు నాటి మొలకెత్తే విధంగా చూసుకోవాలని అలాగని మంచిగా పెరిగేటట్లు, మొక్కలలో మధ్య భాగంలో పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేయాలని ఆయన అన్నారు.

మాజీ మంత్రి జూపల్లిని గులాబీ పార్టీ ఎంతో గౌరవించింది

●పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలించుకుంటుంది

●ఢిల్లీ అధికార ప్రతినిధి,మాజీ ఎంపి మంద జగన్నాథం

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం

ఇటిక్యాల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ గులాబీ పార్టీ ఆదేశాలను ధిక్కరించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా పార్టీ సస్పెండ్ చేసి వదిలించుకుంటుందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును, ఖమ్మం పార్లమెంట్ మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని గులాబీ పార్టీ ఎంతో గౌరవించిందని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభత్వంపై అసత్య ఆరోపణలు చేసే అర్హత వారికి లేదని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం మండిపడ్డారు. మంగళవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో ఆయన నివాసంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ పార్టీలో ఉంటూ పదవులు అనుభవిస్తూ వ్యాపారాలు, కాంట్రాక్టులు చేసుకుంటూ ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా లబ్దిపొంది ఆర్థిక, రాజకీయంగా బలోపేతమయ్యారని కేవలం పదవులు రానంత మాత్రాన మాజీ మంత్రి జూపల్లి, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు పార్టీ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడడంతో పార్టీ హై కమాండ్ సస్పెండ్ చేసిందన్నారు. 2014వ సంవత్సరంలో జూపల్లికి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆయనకు తెలంగాణలో గుర్తింపు ఎక్కడ ఉండేదని కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించుకుని మంత్రిగా చేయకుంటే ఆయనకు గుర్తింపు ఉండేదా అని ప్రశ్నించారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంత్రి కెటిఆర్ స్వయంగా పార్టీలోకి చేర్చుకుని గౌరవించారని అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని సమాచారం ఉండడంతో 2019 మేలో జరిగిన ఎన్నికల్లో ఆయనకు ఎంపి టికెట్ పార్టీ ఇవ్వలేదన్నారు. అదేవిధంగా మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి కూడా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అంతేకాక ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలను ధిక్కరించి జూపల్లి మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను పోటీలో పెట్టి అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుకు వ్యతిరేకంగా పని చేశారన్నారు. ఇలాంటి వారిని ఏ విధంగా శిక్షించాలని మండిపడ్డారు. అధికార పార్టీలో మంత్రి, ఎంపిగా పదవులు ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఆరాధించే వారని కానీ పార్టీనుండి సస్పెండ్ చేస్తే మీడియా ముందు ముఖ్యమంత్రిపై ప్రభుత్వంపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఒక్కసారి మీరు ఆత్మ విమర్శ చేసుకోవాలని వారికి సూచించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు లోక్‌సభలో పాస్ అవుతున్న రోజు సీమాంధ్ర ఎంపిలతో ఏ విధంగా వారిపై పోరాటం చేసామో తెలుగు రాష్ట్రాల ప్రజలు చూశారన్నారు.అయితే 2018 ఎమ్మెల్యే 2019 సంవత్సరంలో జరిగిన ఎంపి ఎన్నికల్లో మాకు అన్యాయం జరిగిందని పార్టీకున్న కారణాల వల్ల నాకు, నా కుమారునికి ఇద్దరికి పార్టీ టిక్కెట్ ఇవ్వలేదని అయినా పార్టీని విమర్శించలేదని పార్టీ కోసం ప్రతినిత్యం పని చేస్తున్నామని మమ్మల్ని కాదని తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేని బయటి వ్యక్తులను తెచ్చి ఎంపిగా, ఎమ్మెల్యేగా టికెట్లు ఇవ్వడంతో వార్ఆ ప్రతినిధులుగా గెలుపొందారని కానీ వారి పరిధిలో అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఇవన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు. మాకు పార్టీలో టిక్కెట్లు ఇవ్వకున్న పార్టీని ధిక్కరించి కానీ పార్టీని ఏనాడు విమర్శించలేదని ముఖ్యమంత్రి కెసిఆర్ నాకు క్యాబినెట్ హోదాలో ఢిల్లీ అధికార ప్రతినిధిగా ఎంపిక చేశారని అంతేకాక నా కుమారుడు మంద శ్రీనాథ్ రాజకీయ భవిష్యత్తు తాము చూసుకుంటామని ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు. పార్టీని వ్యతిరేకించి బయటకు పోయినవారు కనుమరుగయ్యారని కానీ పార్టీలు కనుమరుగు కాలేదన్నారు. సోమవారం గులాబీ పార్టీ హై కమాండ్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న సమాచారంతో మాజీ మంత్రి జూపల్లి, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై సస్పెండ్ వేసిందని అనంతరం వారు ముఖ్యమంత్రి కెసిఆర్ మీద చేసిన ఆరోపణలను ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం తీవ్రంగా ఖండించారు. సమావేశంలో అలంపూర్ నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్, బషీర్‌మియా, రామిరెడ్డి, సర్పంచ్ ఈరన్న, బొట్టు వీరన్న, రామిరెడ్డి, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల పేదలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత

●ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: రంజాన్ సందర్భంగా నారాయణపేట నియోజకవర్గ ముస్లిం సోదరులు మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రంజాన్ గిఫ్ట్‌లను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని మతాల పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు.సర్వమత నిలయం తెలంగాణ అని తెలంగాణ ఏర్పడ్డ తరువాత అన్నిమతాలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో గిఫ్ట్‌లను అందిస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నారాయణపేట నియోజకవర్గానికి 2000 తోఫా ప్యాకెట్లను పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వం తరపు ఇఫ్తార్ విందును కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం 17 ఏప్రిల్ నాడు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసేందుకు కమిటి సభ్యులు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్, సిపిఓ గోవిందరాజన్, తహసిల్దార్ దానయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, వైస్ చైర్‌పర్సన్ హరినారాయణ్ భట్టడ్, నారాయణపేట జడ్పీటిసి అంజలి రాములు, ఎంపిపి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్‌లు శిరీష,నారాయణమ్మ, అమీరొద్దిన్, అధికారులు, మత పెద్దలు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు : పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి

పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి

పెద్దమందడి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన తాము ఇంకా ప్రజాక్షేత్రంలో ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుంటున్నామని ఇప్పటివరకు పార్టీల అంశాలు ప్రస్తావనకు రాలేదని పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తమ పార్టీలోకి రమ్మని ఆహ్వానం పలికేందుకు తన నివాసానికి వచ్చారని, అదే విధంగా కాంగ్రెస్ నుంచి కూడా ఆహ్వానం పలికేందుకు పార్టీ పెద్దలు తమను కలిసినట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ పార్టీల నాయకులు తమను వారి పార్టీలోకి రమ్మని ఆహ్వానం పలికేందుకు కలుస్తున్నారని కలిసిన ప్రతి పార్టీలో చేరినట్లు భావించడం సరికాదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసింది తాను ఒక్కడినే కాదని, వనపర్తి జిల్లా జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపీపీ కిచ్చా రెడ్డితో పాటు అనేకమంది సర్పంచులు, ఉపసర్పంచులు, డీసీసీబీ సభ్యులు, చైర్మెన్లు, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు పలు వురు మాజీ ప్రజాప్రతినిధులు సైతం ఉన్నారన్న విషయం మర్చిపోకూడదని అన్నారు. ఏ నిర్ణయం తీసు కున్న తామందరం కలిసి తీసుకుంటా న్నారు. ఈ విషయాన్ని జర్నలిస్టులు గమనించాలని అదే విధంగా తనపై బురదచల్లే ప్రయత్నంలో ఇతరుల మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు.

తాళ్లపల్లిలో దళితుల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

ఇల్లు కట్టుకునే వారికి రూ. 5 లక్షలు ఇవ్వాలి: కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు కెవిపిఎస్, సిఐటియు నాయకులు

తెల్కపల్లి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో దళితులకు ఇండ్లు లేని వారికి ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. మంగళవారం తాళ్లపల్లి గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన స్థలాలలో గుడిసెలు వేసుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ 1983లో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధి ప్రభుత్వ కాలంలో దళితులకు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థలంలో కొంత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవడం జరిగిందని మిగిలిన 1000 గజాల స్థలంలో ఖాళీగా ఉండడం వలన ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వము ఇస్తామన్నా డబుల్ బెడ్ రూమ్ కోసం ఇస్తానన్న మూడు లక్షల రూపాయలను 5 లక్షల వరకు పెంచాలని కోరారు. చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక ఇరుకుస్థలంలో ఉన్నారని జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకుని పట్టాల పంపిణీ కార్యక్రమం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు గోపాస్ లక్ష్మణ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్,సిఐటియు సీనియర్‌నాయకులుఎం.విజయ్‌గౌడ్, లబ్దిదారులు, మాజీ ఎంపిపి రాములు, నరసింహ, నిరంజన్, జంగయ్య, రమేష్, చంద్రయ్య, బుచ్చయ్య, మహిళలు దళితులు పాల్గొన్నారు.

మత సామరస్యాలకు ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఇఫ్తార్ కార్యక్రమంలో ఎమ్మెల్సీకి ఖర్జూర్ తినిపిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మత సామరస్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసి అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని అబుబకర్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎంపీ పోతుగంటి రాములు, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరయ్యరు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వచ్చిన ముఖ్య అతిథులుగా శాలువాలు కప్పి టోపిలను బహుకరించి ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని మతాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అందరు సంతోషంగాఉండాలనే ఉద్దేశ్యంతోనే సీఎం కేసీఆర్ అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఉపవాస దీక్షలతో అల్లా అనుగ్రహం పొందడం అదృష్టమన్నారు. ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు చింతల వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు ఏజాస్, గోరటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌షాన్‌వాజ్‌ఖాన్,బీఆర్ఎస్ నాయులు వావిళ్ల సంజీవ్‌కుమార్ యాదవ్,అలీ, గోపిరెడ్డి చిన్నరాంరెడ్డి,మక్బూల్, గోళి సురేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

రాత్రిపూట శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్న ఎస్సై

వీపనగండ్ల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండల కేంద్రంలో స్థానిక ఎస్సై రామన్ గౌడ్ రాత్రి సమయంలో తమ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో శాంతి భద్రతలను పర్యవేక్షించారు. వివరాల్లోకి వెళితే ఎస్సై రామన్ గౌడ్ రాత్రిపూట గ్రామంలో వీధి వీధి తమ సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా శాంతి భద్రతలను పర్యవేక్షించారు. వీధిలో కనిపించిన యువకులకు తమ సమయాన్ని వృదా చేయకుండా తమ కెరీర్‌ని ఎలా మలుచుకోవాలో అవగాహన కల్పించారు. ప్రజలు మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. తల్లిదండ్రులు మైనర్ అయిన తమ పిల్లలకు డ్రైవింగ్ చేయడానికి వాహనాలు ఇవ్వరాదని ఇది చాలా ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఆర్ శిక్షణ

మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ

వీపనగండ్ల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సీపీఆర్ శిక్షణ కార్యక్రమం ఉంటుందని మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లలకు, యువతీ, యువకులకు, వృద్దులకు గుండెపోటు రావడం సర్వసాధారణమైందని, ఇలాంటి సమయంలో గుండెను పునర్జీవం చేయడానికి సీపీఆర్ శిక్షణ ఎంతో ఉపయోకరంగా ఉంటుందని అన్నారు. సీపీఆర్ శిక్షణ కార్యక్రమంలో అన్ని శాఖల ఉద్యోగస్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గుండెపోటు వచ్చిన వారికి సీపీఆర్ చేయడం వలన పునర్జీవం కల్పించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. అదే విధంగా యువతి, యువకులు ఉదయాన్నే కనీసం 30నిమిషాలు వ్యాయామం చేయాలని దీనివలన గుండెపోటు రావడానికి చాలా తక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

కందూరులో 2వ విడుత కంటి వెలుగు

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీకాంత్

అడ్డాకుల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని కందూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కందూరు గ్రామ పంచాయితీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని అందరు ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోవాలని కంటి పరీక్షలు చేయించుకున్న వారందరికి దగ్గరచూపు వారికి కళ్లద్దాలు, మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం, ఆశ వర్కర్లు, పంచాయితీ సెక్రటరీ రమేష్‌గౌడ్,టి.శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

15న ఉద్యోగమేళ

వనపర్తి టౌన్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న టెక్‌బీ కొరకు 2022-23 విద్యా సంవత్సరంలో ఎంపీసీ/ఎంఈసీ లో ఇంటర్ పూర్తిచేసి 69% మార్కులు ఉన్న విద్యార్థులకు ఈనెల 15వ తేదీన వనపర్తి ఉర్దూ మీడియం ప్రభుత్వ

ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి

బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు

వంగూరులో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు

వెల్దండలో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు

మహాత్మా జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: నిత్య స్ఫూర్తి ప్రధాత... భావి తరాలకు ఆదర్శం మహాత్మా జ్యోతిరావుపూలే అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం కల్వకుర్తి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన దినజన బంధావుడు, సమాజ స్థాపనలో నిత్య స్ఫూర్తి ప్రధాతగా ఆదర్శప్రాయునిగా నిలిచిన మహానీయులు మహాత్మా జ్యోతి రావు పూలే వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా పూలే చేసిన కార్యాచరణ మహోన్న తమైనదన్నారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారా నే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడుతాయనే వారి ఆలోచన విధానమే స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని, అలాంటి మహానీయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రంలో నాయకులు విజయ్‌గౌడ్, బావండ్ల మధు, దేశం పుల్లారెడ్డి, బాలయ్య, బాలునాయక్, పొనుగోటి అర్జున్ రావు, జమ్ముల శ్రీకాంత్, గణేష్, కిశోర్ తదితరులు ఉన్నారు.

బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో: సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి సంఘ సంస్కర్తగా, సామాజిక తత్వవేత్తగా, సమాజంలో అనగారిన వర్గాల వారి అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప మానవతావాది మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంతో పాటు మండల పరిధి లోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని తహసీ ల్దార్ కార్యాలయ ఆవరణలో బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్‌లు మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలన, అంటరానితనం, మహిళా అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని కొని యాడారు. ఆయన చేసిన సేవలు ఎప్పటికి గుర్తుండిపోతాయన్నారు. కార్య క్రమంలోనాయకులు బావండ్ల మధు, సదానందంగౌడ్, రాజేందర్, విజయ్‌గౌడ్, బాల్లయ్య, మీర్ తాహేర్ అలీ,బోజిరెడ్డి తదితరులు ఉన్నారు.

వంగూరులో: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,, ప్రతి ఒక్కరికి విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగి బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వంగూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారి న ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తాను కష్టాలు అనుభవిస్తూ కూడా అగ్రవర్ణాల చేతిలో అవమానలకు గురై నా జాతి బిడ్డలు అక్షరజ్ఞానులు కావాలనే సంకల్పంతో బహుజనులందరికి విద్యాబుద్ధులు నేర్పిన మహానీయుడని కొని యాడారు. కార్యక్రమంలో ఎస్ఐ కురుమూర్తి, గ్రామ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్,ఉప సర్పంచ్‌నర్మదజనార్ధన్, గ్రామస్తులు ఉన్నారు.

వెల్దండలో: నిరుపేదల అభివృద్ధికి ఎన్నో సంఘ సంస్కరణలు తీసుకొచ్చి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బాదేపల్లి మల్లేష్, మాదిగల ఐక్య వేధిక ఉపాధ్యక్షులు మంగళపల్లి వెంకటయ్యలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం, మాదిగల ఐక్య వేధికల ఆధ్వ ర్యంలో వేర్వురుగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజరిక పాలనలో అగ్రవర్ణాలను ఎదురించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్యాబుద్ధులు నేర్పి విద్యావంతులను చేసి ప్రయోజ కులను చేశారని వారు గుర్తు చేశారు. మహనీయుల ఆశయాలను కొనసాగించేం దుకు యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. బహుజనులు ఏకతాటిపైకి వచ్చి అంబేద్కర్, పూలేలు కలలు కన్న సామ్రాజ్యాన్ని నిర్మించేం దుకు కలిసి కట్టుగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. కార్యక్ర మంలో నాయకులు మోతిలాల్‌నాయక్, ప్రభాకర్, పుల్లయ్య, శేఖర్, జంగిలి నిరంజన్, శ్రీనివాస్‌యాదవ్,ఎర్ర శ్రీను, లింగం ముదిరాజ్, జంగిలి ఆనంద్, శివ, భీమయ్యగౌడ్, అనిల్, సామేల్, ధనుంజయ్య, నాగేష్, మొక్తాల శేఖర్, శ్రీశైలం ముదిరాజ్, బొక్కల శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ఖిల్లాఘణపురం,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సామ్యా నాయక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతొ పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని అన్నారు. 1873 సెప్టెంబర్ 24న, పూలే తన అనచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళ విద్యకు మార్గదర్శకులు అని అన్నారు. జ్యోతి బాపూలే మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే విధంగా కృషి చేశాడని తెలిపారు. బారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి సాంథనిక భారతీయులలో ఈ జంట ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్. మండల మాజీ జడ్పీటీసీ విజయ్‌కుమార్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, మందడి ప్రభాకర్ రెడ్డి, పెదనద ఆంజనేయులు గౌడ్, క్యామ బాలరాజు, రామన్ గౌడ్, నాగరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నార.

బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో: మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో మంగళవారం మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వ ర్యంలో పూలే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా కన్వీనర్ బెన్నూరు ఆశన్న మాట్లా డుతూ ప్రతి ఒక్క బహుజనుడు సగర్వంగా నివాళి అర్పించారు. ఎందుకంటే ఆనాడు దేశంలో అగ్రకులాల చేతిలో అణచివేతకు గురైన బడుగు బలహీనవర్గా లకు తోడుగా కుల వివక్షకు వ్యతిరేకంగా బాల్యం న్డుఏ పోరాడి అణగారిన వర్గా లకు చెందిన వ్యక్తులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని అన్నారని గుర్తు చేశారు. మహిళలకు విద్య బుద్ధులు నేర్పిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే వారి జీవితం నేటి యువతకు, సమా జానికి ఆదర్శం అని పేర్కొన్నారు. అదే విధంగా సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉండాలని స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందేనని పోరాటం చేసి దేశాన్ని మేల్కొపిన మహనీయుడు అని అన్నారు. అనంతరం పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమ కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బీజేపీ ఓబీసీ మోర్చమండల ఇంచార్జీ, మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్, మండల ఉపాధ్యక్షుడు రాంచందర్, యువ మోర్చ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అడ్డాకుల,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: అడ్డాకుల మండల పరిధిలోని కందూరు గ్రామపంచాయితీలో జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే దేశ ఆధునిక వైతాళికుడు దేశ ప్రథమ సామాజిక తత్వవేత్త గాంధీ కంటే ముందు మహాత్మునిగా జన నీరాంజనాలు అందుకున్న విశిష్టమూర్తి జ్యోతిరావు పూలే కుల వ్యవస్థకు బానిసత్వ బతుకులకు అండగా ఉంటూ ఎన్నో పుస్తకాలు రాశడని అన్నారు. నిరంతరం సమ సమాజ స్థాపన కోసం పరిత పించే మహాత్ముడు జ్యోతిరావు పూలే ప్రజల గుండెలో ఎల్లప్పుడూ నిలిచి ఉన్నా డని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పంచాయితీ సెక్రటరీ రమేష్ గౌడ్, శ్రీనివాసులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల మండల కేంద్రంలో: అడ్డాకుల మండల కేంద్రంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్, ఎంపీపీ నాగా ర్జున రెడ్డిలు ఘనంగా నివాళిఅర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక కార్యకర్త, సంఘసంస్కర్త వర్ణ వివక్షకు వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన క్రాంతికారుడు పూలు అని స్మరించుకున్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతి బాపూ లే అని కొనియాడారు. దళిత బహుజన జనోద్ధరణ కోసం జీవితకాలం పూలే చేసిన కృషి బారత సమాజంలో విప్లవాత్మక మార్పులకు బాటలు వేసిందని అన్నారు. పూలే ఆశయ సాధన దిశగా నిరంతరం కృషి చేయాలని పునరుద్ద రించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు టి.శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ రంగన్న గౌడ్, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, సర్పం చులు శ్రీకాంత్, ఆంజనేయులు,భాగ్యలక్ష్మీ రాజు నాయక్, మండల కోఆప్షన్ ఖాజా గోరి, శ్రీనివాసులు, జహంగీర్ గోరి, శ్రీను, మనోహర్, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మల్దకల్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండలంలోని బిజ్వార్ గ్రామంలో మంగళ వారం మహాత్మా జ్యోతిభాపూలె 197వ జయంతి వేడుకలు రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ అధ్యక్షతన జరి గిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి రాజారెడ్డి,సర్పంచ్ లక్ష్మన్నలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అంటరానితనం, అస్పృ శ్యత, అందరికి సమానంగా చదువు దక్కాలనే ఆశయంతో సత్యశోధక్ సంస్థను స్థాపించి పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆశన్న, వెంకటేష్, ఆయా కులసంఘాల నాయకులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: పట్టణంలోని కృష్ణవేణి చౌక్ సమీపం లో మహాత్మా జ్యోతిరావుపూలె జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ హాజరై వారి చేతుల మీదుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలె భావించారనన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్,వైస్ చైర్మన్ బాబర్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడుగోవింద్, కౌన్సిలర్లుమురళి,టి.శ్రీను, నాగిరెడ్డి,నరహరి, శ్రీనివాసులు, నరహరిగౌడ్, కృష్ణ, మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు ధర్మనాయుడు,ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్‌రెడ్డి పార్టీ నాయకులు కోటేష్, నాగులు యాదవ్, గంట రమేష్,కురుమన్న, సీతారాములు,భగీరథ వంశీ,వడ్డెకృష్ణ, వీరేష్, రాజు, మహేష్, బి. శంకర్, చిన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిభాపూలె జయంతిలో కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్: జిల్లా కేంద్రం లోని స్థానిక కృష్ణవేణి చౌక్‌లో మహాత్మా జ్యోతిభాపూలె జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరిక్రాంతి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత హాజరయ్యారు. పూలె 197 జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తి ప్రధాత మహాత్మా జ్యోతిభాపూలె జయంతి సందర్భంగా వారికి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావు పూలె మార్గంలో అందరు నడవాలని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జ్యోతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గండీడ్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: తొలితరం భారత సామాజిక సంస్కరణ ఉద్య మకారులు మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలె జయంతి కార్యక్రమాన్ని గండీడ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావుపూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి బాలయ్య,నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి,నాగేష్, మాసయ్య, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెల్కపల్లి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త : సామాజిక విప్లవకారుడు సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిభాపూలె జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు.పూలె జయంతి సందర్భంగా నెహ్రూ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటిసి సుమిత్ర బాలయ్య, ఎంపిటిసి ఆర్. రమేష్, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, వార్డు సభ్యులు రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ఎం.బాలగౌడ్, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు కొమ్ము అనిల్, ప్రధాన కార్య దర్శి పరమేష్,మహేష్‌గౌడ్,వివిధపార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరా డిన దీశాలి భారతదేశ తొలి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు వనపరినత జిల్లా కేంద్రంలోని డా.బీ.ఆర్.అంబేద్కర్ చౌరస్తాలో స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ బొల్లి ఆదామ్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మెరుగైన మార్పులు వస్తాయని,పూలే 1848లో మహారాష్ట్ర బుధ వార్‌పేటలో పాఠశాలలను స్థాపించారని అన్నారు. ఆ పాఠశాలలో క్షుద్ర అతి సూద్రుల బాలికలకు చదువు నేర్పించారని అన్నారు. బ్రాహ్మణాధిపత్యనికి వ్యతి రేకంగా, మూఢనమ్మకాలకు మూఢాచారాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటం చేసిన మహనీయుడు బడుగు, బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పిం చి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన త్యాగశీల మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జితేందర్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, జానపద జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్, డీటీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న రాములు, జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ మాని టరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, ఐద్వ మహిళా సంఘం నాయ కురాలు సాయిలీల, జానపద జిల్లా అధ్యక్షుడు చీర్ల నాగేంద్రం, జానపద జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం,డీటీఎఫ్ జిల్లా నాయకులు శివారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా సభ్యులు ఆది, రఘు, డప్పు మాస్టర్ నందిమలన నాగరాజు, సీఐటీయు సభ్యుడు మద్దిలేటి, గంధం కృష్ణయ్య, గంధం అంజి, పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో: సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన స్త్రీ, పురుషులకు సమానహక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక విప్లవ యోధుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే 196వ జయంతి సందర్భంగా మంగళ వారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్, వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బి.రాములు, వనపర్తి పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, మాజీ జడ్పీటీసీ ఏర్పుల వెంకటయ్య యాదవ్,జ్యోతిబా పూలే చిత్రపటా నికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీ గౌస్, నాగం కర్నూల్ పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, తెలుగుదేశం పార్టీ మహిళ రాష్ట్ర నాయకులు నందిమల్ల శారద, మహ్మద్ వహీద్, ఎం.బాలు నాయుడు, మహ్మద్ ఖాదర్, డి,బాలరాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో: వనపర్తి టౌన్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: విద్య ద్వారానే సమాజంలో మెరుగైన మార్పులు వస్తాయని 1848లో మహారాష్ట్ర పాఠశాలలను స్థాపించారని గూడాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు బడుగు బలహీన వర్గాల ఆత్మ ధైర్యం మహాత్మ జ్యోతిరావు పూలే అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు మహిళలకు విద్య అవకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. మహిళ అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘసం స్కర్త సమాజంలో కుల వివక్ష అన్యాయాలను రూపు మార్చడానికి తన జీవి తాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సమ్మర్ మియా, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, మాజీ కౌన్సిలర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షు డు కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డి నేటర్ ద్వారపోగు వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాన్, వనపర్తి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎల్లయ్య, దిలీప్, గోపాల్‌పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల రామిరెడ్డి, మెంటపల్లి రాములు,అబ్దుల్లా వెంకటేష్, గంధం లక్ష్మయ్య, నాగార్జున, డి.విజయ్, ఆర్.బీ.రవి సాగర్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, శివ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో: వనపర్తి జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాష. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలని, అణిచివేయబడుతున్న అణగారిన వర్గాల జీవితాల్లో, అఖండ అక్షర జ్యోతులు వెలిగించి చైతన్యపరిచిన మహనీ యుడు అని అన్నారు. విద్య వ్యాప్తి కోసం ఆజన్మాంతం ఆధిపత్య వర్గాలతో అక్షర యుద్ధం చేసిన గొప్ప సంఘసంస్కర్త, అసమానతలు చేధించిన క్రాంతి తే ంఖ, అణగారిన వర్గాల ఆవాజ్యోతి, ఆదిగురువు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. కులంపేరుతో తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేశాడని అన్నారు. సమాజంలో సగ బాగంగా ఉన్న స్త్రీలు అభివృదినద చెందకపోతే సమాజన అభివృద్ధి చెందదని పూలే భావించి, సామాజిక రుగ్మతలను పరిష్క రించడానికి మహిళలకు, అణగారిన వర్గాలకు విద్యను అందించడం ద్వారా భారతదేశంలో కుల వ్యవస్థ యొక్క సామాజిర అన్యాయానికి వ్యతిరేకంగా అండగా నిలబడేట్లుగా తీర్చిదిద్దాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, యుటీఎఫ్ నాయకులు వెంకటస్వామి, మూఘనమ్మకాల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆదం రాజు, ఎస్సీ నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

టీజేఏసీ ఆధ్వర్యంలో: వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సంఘ సంస్కర్త సామాజిక, విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ మన దేశంలోని కుల వ్యవస్థపై ధ్వజమెత్తి కులాల దుమ్ముదులిపేసిన మొదటి ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించిన మహనీయుడాయని అని కొనియాడారు. ఆధునిక భారతదేశంలో సూద్రులు అతి శూద్రులు అభ్యున్నతికి కోసం కృషి చేసిన బహుజన చైతన్య దీపిక మహాత్మ జ్యోతిరావు పూలే ఇచ్చిన మెట్ల కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించాలని అందరికి సమన్యాయం కావాలని అందరికి సమాన ప్రాతినిధ్యం కావాలని పూలే మహా ఉద్యమాన్ని మొదలుపెట్టిన సామాజిక మూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవిశ్రేష్టుడు వ్యాఖ్యాత డా.నాయకంటి నరసింహశర్మ, కావలి బాలస్వామి నాయుడు, కళాకారుడు నందిమల్ల నాగరాజు, చీర్ల నాగేంద్రం సాగర్, గాయకుడు జయరాములు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బండలయ్య, మాదాసి కురువ సంఘం రాష్ట్ర నాయకులు బెన్ని వెంకటేష్, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్, విశ్వబ్రహ్మణ సంఘం జిల్లా నాయకులు సత్యం చారి, మాధవాచారి, శాలివాహన సంఘం వనపర్తి జిల్లా నాయకులు వెంకటయ్య, శ్రీనివాసులు